వృద్ధ మహిళల వరుస హత్య కేసు ఛేదన



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్ష జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 08 నవంబరు, 2026 | పేజీలు : 08

జెడ్‌పిలో అక్రమ డెప్యూటేషన్ల దందా!

- పాఠశాలలను ఖాళీ చేసి కార్యాలయానికి సిబ్బంది తరలింపు
- పేద విద్యార్థుల చదువులకు ఆటంకం నిబంధనలు బేఖాతరు
- రాజకీయ పలుకుబడితో పోస్టుల సర్దుబాటు?



ప్రజాపక్షం/నిర్మల్ : నిర్మల్ జిల్లా పరిషత్‌లో అక్రమ బదిలీలు, డెప్యూటేషన్ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. ప్రభుత్వ నిబంధనలు, పరిపాలనా పారదర్శకతను పక్కనపెట్టి కొందరు అధికారులు, ప్రజాప్రతినిధుల పలుకుబడితో ఇష్టారాజ్యంగా సిబ్బందిని బదిలీ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అవసరానికి మించి సిబ్బంది ఉన్న జిల్లా పరిషత్ కార్యాలయానికి ఇతర పాఠశాలలు, మండల కార్యాలయాల నుంచి ఉద్యోగులను తీసుకొస్తుండగా, అసలు విధులు నిర్వహించాల్సిన చోట సిబ్బంది కొరత ఏర్పడుతోంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రతికూల ప్రభావం పడుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా నర్సాపూర్ ప్రాథమిక పాఠశాల, ఖానాపూర్ తదితర ప్రాంతాల్లోని పాఠశాలల నుంచి అటెండర్లు, రికార్డు అసిస్టెంట్లను జిల్లా పరిషత్ కార్యాలయానికి డెప్యూటేషన్‌పై తీసుకొచ్చినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థుల అవసరాలు తీర్చడం, పాఠశాల నిర్వహణకు సహకరించడం వంటి పనులకు అటెండర్లు కీలకం. అలాంటి సిబ్బందిని అక్కడి నుంచి తరలించడంతో ఉపాధ్యాయులపై అదనపు పనిభారం పడుతోంది. బోధనపై దృష్టి పెట్టాల్సిన ఉపాధ్యాయులు ఇతర పనులు చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల విద్యకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.జిల్లా పరిషత్ కార్యాలయంలో ఇప్పటికే అవసరమైన సిబ్బంది ఉన్నప్పటికీ, ఇతర ప్రాంతాల నుంచి మరింత మందిని తీసుకురావాల్సిన అవసరం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏ ప్రాతిపదికన ఈ డెప్యూటేషన్లు ఇచ్చారు? ఎవరి ఆదేశాలతో ఉద్యోగులను తరలించారు? ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించారా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారంలో రాజకీయ ఒత్తిళ్లు, ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నప్పటికీ, వాటిపై సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.మరోవైపు, దీర్ఘకాలిక సర్వీసు ఉన్న కొందరు ఉద్యోగులు సైతం తమకు కేటాయించిన దూర ప్రాంతాల విధులకు వెళ్లకుండా జిల్లా కేంద్రానికే పరిమితమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. సొంత నివాస ప్రాంతాన్ని విడిచి విధులు నిర్వహించేందుకు ఆసక్తి చూపకుండా పలుకుబడితో డెప్యూటేషన్లు పొందుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం పనిచేయాల్సిన ఉద్యోగులు కార్యాలయాల్లోనే కొనసాగుతుండగా, క్షేత్రస్థాయిలో అవసరమైన చోట సిబ్బంది కొరత ఏర్పడటం పరిపాలనా వ్యవస్థలోని లోపాలను బయటపెడుతోంది.జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై తక్షణమే దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా పరిషత్‌లో ప్రస్తుతం ఎంతమంది సిబ్బంది ఉన్నారు? ఎంత మంది అవసరం? ఇతర పాఠశాలలు, మండల కార్యాలయాల నుంచి ఎంతమందిని డెప్యూటేషన్‌పై తీసుకొచ్చారు? వాటికి అనుమతులు ఎవరు ఇచ్చారు? అనే వివరాలను సేకరించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన డెప్యూటేషన్లు ఉన్నట్లు తేలితే వాటిని రద్దు చేసి ఉద్యోగులను తిరిగి వారి సొంత స్థానాలకు పంపించాలని కోరుతున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లల భవిష్యత్తు కంటే అధికారుల సౌకర్యాలు, రాజకీయ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తే విద్యావ్యవస్థ ఎలా బలోపేతమవుతుందని ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి అక్రమ డెప్యూటేషన్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆయుష్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆయుష్ మిషన్ కార్యక్రమాల అమలులో భాగంగా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్న ఆయుష్ వైద్యాధికారులు,ఫార్మసిస్ట్, సైకో సోషల్ కౌన్సిలర్,యోగా ప్రొఫెషనల్ పోస్టులకు సంబంధించిన ప్రొవిజినల్ మెరిట్ జాబితాలను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఆయుష్ వైద్యాధికారుల 3 పోస్టులు, ఫార్మసిస్ట్ 1 పోస్టు, సైకో సోషల్ కౌన్సిలర్ 1 పోస్టు, యోగా ప్రొఫెషనల్ 1 పోస్టు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా, మొత్తం 149 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో ఆయుష్ వైద్యాధికారుల పోస్టులకు 115, ఫార్మసిస్ట్ పోస్టుకు 18, సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టుకు 6, యోగా ప్రొఫెషనల్ పోస్టుకు 10 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హత ప్రమాణాల ప్రకారం అభ్యర్థుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పోస్టుల వారీగా ప్రొవిజినల్ మెరిట్ జాబితాలను సిద్ధం చేసి విడుదల చేసినట్లు తెలిపారు. ఈ జాబితాలు పెద్దపల్లి జిల్లా అధికారిక వెబ్‌సైట్ peddapalli.telangana.gov.in లో అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సందర్శించి తమ మెరిట్ జాబితాలను పరిశీలించుకోవాలని సూచించారు.విడుదల చేసిన ప్రొవిజినల్ మెరిట్ జాబితాలపై అభ్యంతరాలు ఏవైనా ఉంటే సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, ఆధారాలతో మూడు పని దినాల్లోగా,అనగా నవంబర్ 9,10, 11వ తేదీల్లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. గడువు ముగిసిన తర్వాత అందిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబడవని స్పష్టం చేశారు.ఈ నియామక ప్రక్రియకు సంబంధించి ఇతర సందేహాలు, వివరాల కోసం జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జి.ఎన్ అరుణ 9281172473 నంబర్‌లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లలోనూ వెలుగులు నింపాలి

కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కవ్వంపల్లి పిలుపు

ప్రజాపక్షం / తిమ్మాపూర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినంతోపాటు దీపావళి పర్వదిన వేడుకలను ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్‌సి సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ రాష్ట్రంలో అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను దీపావళి పండగ సందర్భంగా ప్రతి మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేడుకల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పీఎసీఎస్ పాలకవర్గాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సమన్వయం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.



ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లలోనూ వెలుగులు నింపాలి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దీపావళి పండుగను పురస్కరించుకొని మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వారి ఇండ్లలో దీపావళి వేడుకల్లో పాల్గొనాలన్నారు. ఇదే స్ఫూర్తితో మానకొండూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్లు, డెరెక్టర్లు, ఎఎంసి చైర్మన్లు, వైస్ చైర్మన్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో ఒక ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని ఎంపిక చేసుకొని వారి కుటుంబంతో కలిసి వారి ఇంట్లో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులందరూ సమన్వయంతో తమ గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

సాగునీరు లేక ఎండుతున్న పంటలు

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో సాగునీరు అందక ఎండిపోతున్న వరి, పత్తి పంటలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం పరిశీలించారు. పంట నష్టంతో ఆందోళనలో ఉన్న రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా దొంతాపూర్ లిఫ్ట్‌లో మోటార్లు పనిచేయకపోవడంతో పంటలకు నీరందడం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.400 కోట్లతో ఏర్పాటు చేసిన లిఫ్ట్‌లను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి లిఫ్ట్ మోటార్లకు మరమ్మతులు చేయించి సాగునీరు అందించాలని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేష్,సంగి శేఖర్, బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రహదారుల దుస్థితిపై : ధర్మపురి మండలం పెద్ద నక్కలపేట గ్రామంలో శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించి గుంతలమయంగా మారిన ప్రధాన రహదారులను పరిశీలించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్అండ్‌బీ ఎస్ఈతో ఫోన్‌లో



మాట్లాడి, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఆలస్యం చేయకుండా రహదారుల పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,ఎఎంసి మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్,నాయకులు జలేందర్,తిరుపతి గౌడ్,శేఖర్, జలేందర్,తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

ప్రజాపక్షం / జమ్మికుంట : యునైటెడ్ నేషనల్ ఓటర్ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం న్యూ మిలియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ట్రూత్ అబౌట్ డ్రగ్ అనే కార్యక్రమంలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని నేషనల్ స్పోర్ట్స్ పర్సన్ డా.ఎన్. దిలీప్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.హేమలత, ఎస్ఐ ఎన్.రవి, న్యూ మిలియన్ స్కూల్ కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ విశ్వనాథ్ రెడ్డి, తెలంగాణ అధికార ప్రతినిధి కొంగటి రాజ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ మీసాల విజయ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు పైడయ్య, భైరి రవీందర్, పాల్గపల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

బడుగుల గొంతుకగా పనిచేస్తా : శ్రీనివాస్

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : తెలంగాణ రక్షణ సేన జిల్లా బిసిసెల్ అధ్యక్షుడిగా ఉస్తేం శ్రీనివాస్ నియమితులయ్యారు. సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు.నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ప్రెస్ క్లబ్‌లో ప్రగతి మృత్యు కార్మిక సేవ సమితి నాయకులు ఆయనను సత్కరించారు.ఈ సందర్భంగా ఉస్తేం శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల గొంతుకగా పనిచేస్తానని, సంస్థ సిద్ధాంతాలను ప్రతి పల్లెకూ తీసుకెళ్తానని తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన కవితకు, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు అల్లంపల్లి రామకోటికి కృతజ్ఞతలు తెలిపారు.

కల్వచర్ల కమాన్‌కు భారీ వాహనాల తాకిడి



ప్రజాపక్షం/రామగిరి: రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గ్రామ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న కమాన్‌కు భారీ వాహనాలు తగలడంతో నష్టం వాటిల్లుతున్న నేపథ్యంలో, కమాన్‌ను రక్షించడంతో పాటు గ్రామ భద్రతను దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. భారీ వాహనాలు గ్రామంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు ప్రవేశ మార్గంలో భారీ గేట్లను ఏర్పాటు చేయించారు.కమాన్‌కు ఎలాంటి నష్టం జరగకుండా,గ్రామ ఆస్తులను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టారు.

పదోన్నతుల్లో ఎస్సి వర్గీకరణ అమలుకు మంత్రి అడ్లూరి చొరవ

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెందోలి శ్రీనివాస్

ప్రజాపక్షం/ధర్మపురి : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులలో ఎస్సివర్గీకరణను అమలు చేసేలా ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎమ్మార్పీఎస్ ధర్మపురి మండల శాఖ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెందోలి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ విజ్ఞప్తి మేరకు పదోన్నతుల్లో ఎస్సి వర్గీకరణ అమలుకు చట్టపరమైన చర్యలు తీసుకునేలా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమన్నారు.ఈ నిర్ణయం సామాజిక న్యాయం దిశగా కీలక ముందడుగుగా శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు సుద్దాల నరేష్,ప్రధాన కార్యదర్శి అవునూరి



మల్లేష్, అధికార ప్రతినిధి పారిపెల్లి లక్ష్మణ్, కార్యదర్శి మోతే ప్రభాకర్,సహాయ కార్యదర్శి కొమ్ము గంగాధర్,సోషల్ మీడియా ఇన్‌చార్జి బరిగెల సాగర్, ఎంఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు బత్తిని లక్ష్మీ రాజం, సీనియర్ నాయకులు పారిపెల్లి రాజమల్లయ్య,అరికిల్ల సతీష్,రాయిళ్ల రవికుమార్, జిల్లపెల్లి లింగయ్య,జిల్లపెల్లి గంగన్న,అవునూరి సత్తయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు అవునూరి తిరుపతి,చిట్యాల కార్తీక్,జిల్లపెల్లి గంగాధర్,బొల్లరపు రాజేష్, లింగయ్య,ముప్పట్ల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీలకు శిక్షణ పూర్తి ధ్రువపత్రాలు అందజేత

ప్రజాపక్షం/రామగిరి : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీల వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్.ఎ.సి) శిక్షణ శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో మేస్త్రీలకు ప్రత్యేక శిక్షణ అందించారు.ఈ శిక్షణలో జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి కూడా పాల్గొన్నారు.శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న తాపీ మేస్త్రీలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ జారీ చేసిన ధ్రువపత్రాలను పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి మేస్త్రీలకు కల్వచర్లలోనికార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగంలో నాణ్యమైన పనులు చేయడానికి నైపుణ్యం ఎంతో అవసరమని తెలిపారు.ఇలాంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఆధునిక నిర్మాణ పద్ధతులు, పనిలో నాణ్యత, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెరుగుతుం



దని అన్నారు. కార్మికుల నైపుణ్యానికి గుర్తింపు లభించడంతో పాటు వారి వృత్తిపరమైన అభివృద్ధికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.శిక్షణ పూర్తి చేసి ధ్రువపత్రాలు అందుకున్న తాపీ మేస్త్రీలు ఎస్కే షరీఫ్,కుసుమ సురేష్,మామిడి కుమార్,వెంగళ రాములు,భైరి శంకర్,ఇటిక్యాల సుధాకర్,జంగిలి తిరుపతి,తన్నీరు విష్ణువర్ధన్,మామిడి సంతోష్, గాదే సారయ్య,ఊదరి సతీష్,గుడ్డేటి ప్రభాకర్, మామిడి కొమురయ్య,పిల్లలమర్రి సంతోష్,ఏల్లే శంకర్,వల్లెపు శీను.

ఐపిఎస్ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు

సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి

ప్రజాపక్షం/సుల్తానాబాద్: పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ (ఐపిఎస్)లో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో అందమైన రంగవల్లులు తీర్చిదిద్ది, దీపాలను వెలిగించి దీపావళి సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. విద్యార్థుల సందడితో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ హాజరై విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, భారతీయ సంస్కృతి, సంప్రదాయా



లకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇటువంటి పండుగల నిర్వహణ ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, బాణసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సురక్షితమైన దీపావళిని జరుపుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు.ఈ వేడుకల్లో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత ఉపాధ్యాయినులు,విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ చేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజాపక్షం / జమ్మికుంట : జమ్మికుంట పట్టణ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ శనివారం తన జన్మదినం సందర్భంగా పట్టణ పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ఉంటున్న ఆటో నడుపుతున్న కుటుంబాలకు తనవంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో గెలాక్సీ అనే ఒక ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాద భీమా 5 లక్షల రూపాయల కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. తన బంధువు చింటు నాన్న చొక్కరపు శ్రీనివాస్‌లు ఆటో డ్రైవర్లుగా ఉండేవారని ప్రమాదవశాత్తు మృతి చెందినప్పుడు ఇన్సూరెన్స్ సదుపాయం లేకపోవడంతో కుటుంబం ఆర్థికంగా చతికిలపడే పరిస్థితి వచ్చిందని అందుకే ఈ ఇన్సూరెన్స్ కార్యక్రమం చేపట్టానని తెలిపారు. ఇన్సూరెన్స్ అనేది ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాగా ఉంటుందని అందుకే ఈ కార్యక్రమం చేశానని తెలిపారు.

జువ్వాడికి గజమాలతో సన్మానం



ప్రజాపక్షం /మల్లాపూర్ : రాష్ట్ర వేలమ కార్పొరేషన్ మొట్టమొదటి చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావును రాఘవపేట కాంగ్రెస్ నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శనివారం రోజున హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవపేట కాంగ్రెస్ నాయకులు నత్తి రాము లక్ష్మణ్,సుద్దు సురేందర్, రమేష్ దేవరాజ్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఆరోపణలు చేయొద్దు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :రాజకీయాల్లో నాయకుల వ్యక్తిగత జీవితాలపై అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ఎన్ఎస్ యూఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ పేర్కొన్నారు.శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ వేదికగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన పలు అంశాలను ప్రస్తావిస్తూ..కాంగ్రెస్ నేత బల్మూరి వెంకట్‌కు సంబంధించిన వ్యక్తిగత ఫొటోలను మార్ఫింగ్ చేసి,సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారనే ఫిర్యాదు మేరకు పోలీసులు చట్టప్రకారమే దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారని సునీల్ గౌడ్ స్పష్టం చేశారు.ఈ అంశాన్ని బీఆర్ఎస్ నాయకుడు చిరుమల్ల రాకేష్ రాజకీయం చేయడం అక్షేపణీయమని అన్నారు.రాజకీయ ఉనికి కోసం ఇతరులపై నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.రాజకీయాల్లో విధానపరమైన విమర్శలు ఉండాలే తప్ప,వ్యక్తిగత అంశాలను వివాదాస్పదం చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.బాధ్యతాయుతమైన రాజకీయ నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని,అనవసర వివాదాలకు తావివ్వకుండా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని సునీల్ గౌడ్ సూచించారు.

రోడ్డు ప్రమాదంలో రిపోర్టర్ కృష్ణ సతీమణి మృతి

ప్రజాపక్షం/పెద్దపల్లి: మారేడుపల్లి సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ కృష్ణ సతీమణి మృతి చెందడం పట్ల రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో రిపోర్టర్ కృష్ణ సైతం గాయపడటంతో చికిత్స నిమిత్తం ఆయనను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ కృష్ణను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కృష్ణ సతీమణి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఈ విషాద సమయంలో రిపోర్టర్ కృష్ణకు,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి ఈ కష్టాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

కూలేశ్వరం కాదు కాళేశ్వరం

కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్



ప్రజాపక్షం / మానకొండూర్: కూలేశ్వరం కాదది కాళేశ్వరమని ప్రాజెక్టుపై సిఎం రేవంత్ రెడ్డికి స్పష్టత వచ్చిందని అందుకే మరమ్మత్తులు చేపిస్తానని సిఎం చెప్తున్నాడని కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశంలో మాజీ ఎమెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణా రావుతో కలిసి ఆయన మాట్లాడారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరమని విమర్శించిన కాంగ్రెస్ ఓట్లు దండుకుందని మండిపడ్డారు. ఎన్డిఎఎస్ఎ సంస్థను అడ్డం పెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేసిందని ఆరోపించారు. తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరంలోకి నీరు కలవడం అసాధ్యమని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేవలం గ్రౌటింగ్ పనులు చేస్తే సరిపోతుందని ఎన్టీఎస్ఏ ముందే నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులకు పంటలు వేసుకోవద్దనే దుస్థితి వచ్చిందని ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ నేరపూరిత నిర్లక్ష్యమేనని అన్నారు. తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరంలోకి నీటిని పంపింగ్ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో భయంకరమైన కరువు ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పీఠభూమి ప్రాంతంలో ప్రాజెక్టుల ద్వారా ఎత్తిపోతలే ఏకైక మార్గమని ఈ కరువు నుంచి ప్రజలతోపాటు రైతులను ఎలా కాపాడుతారో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాళ్ల పల్లి శేఖర్ గౌడ్, ఊటూరు సొసైటీ మాజీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేశ్, మల్లయ్య, పారునంది కిషన్, మోటం సమ్మయ్య, శ్రీనివాస్, కిరణ్ గౌడ్ పాల్గొన్నారు .

చింతలపల్లిలో కమ్యూనిటీ సిసి కెమెరాల ప్రారంభం



ప్రజాపక్షం/శంకరపట్నం: మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో శనివారం గ్రామ భద్రత కోసం ఏర్పాటు చేసిన నాలుగు కమ్యూనిటీ సిసి కెమెరాలను హుజురాబాద్ రూరల్ సిఐ శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్,పాలకవర్గ సభ్యులతో కలసి ప్రారంభించారు.గ్రామ సర్పంచ్,గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన కూడలి,ముఖ్యమైన ప్రాంతాలను కవర్ చేసే విధంగా ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రూరల్ సిఐ శ్రీనివాస్మాట్లాడుతూ గ్రామ భద్రత కోసం ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన సర్పంచ్,పాలకవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. మండలంలో అన్ని గ్రామాల సర్పంచ్లు,ప్రజాప్రతినిధులు ప్రధాన కూడళ్లు,రద్దీ ప్రాంతాలు,ముఖ్యమైన ప్రదేశాల్లో కమ్యూనిటీ సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

చికిత్స పొందుతున్న రాకేశ్‌కు బండి ఆర్థిక భరోసా



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మరిపెల్లి రాకేశ్ (34) పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతూ సిరిసిల్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ తక్షణమే స్పందించారు. రాకేశ్ కుటుంబ పరిస్థితిని వారు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తెలుసుకొని వారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఆ ఆర్థిక సహాయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి శనివారం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో బిజెపి నాయకులతో కలిసి ఆయన కుటుంబ సభ్యులను కలిసి అందజేశారు. గోపి మాట్లాడుతూ పేదరికంలో ఉండి వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న రాకేశ్ కుటుంబానికి బండి సంజయ్ అందించిన ఈ సహాయం కొండంత అండగా నిలిచిందన్నారు. అనంతరం వారు ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి రాకేశ్‌కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సకాలంలో స్పందించి ఆర్థిక సహాయం అందజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు రాకేశ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, చందుర్తి మండల అధ్యక్షుడు మోకిలి విజయేందర్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు



ప్రజాపక్షం/ముత్తారం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని దళిత సేన నాయకులు స్పష్టం చేశారు. పార్టీ భేదాలు చూడకుండా కేవలం అర్హత ప్రాతిపదికన మాత్రమే లబ్ధిదారులను ఎంపిక చేయాలని,ఒకవేళ రాజకీయ పక్షపాతంతో అక్రమాలకు పాల్పడితే అర్హులైన పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర దళిత సేన క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గద్దల శంకర్,మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వాలు ప్రజలను రాజకీయ కోణంలో కాకుండా,పౌరుల రూపంలో చూడాలని హితవు పలికారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన కళ్యాణలక్ష్మి,రైతుబంధు,రైతు బీమా,ఆసరా పెన్షన్లు,యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి సంక్షేమ ఫలాలు పార్టీల అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందాయని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.కానీ, ప్రస్తుత ప్రభుత్వంలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎన్నో అవకతవకలు జరిగాయని వారు ఆరోపించారు. ఇప్పుడు రాబోయే విడతల్లోనైనా పాత తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నిజమైన పేదలకు, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు దక్కేలా అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో దళిత సేన ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో ఉన్న బాధితుడికి ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం

ప్రజా పక్షం/ వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతూ, శ్మశానవాటికలో ఆశ్రయం పొందిన దయనీయ ఘటనపై శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన అమృత గత ఐదేళ్లుగా వేములవాడలో నివాసం ఉంటోంది. తన కుమారుడు తీవ్ర అనారోగ్యంతో ఉండడంతో తీవ్ర ఆవేదనతో కుమారుడితో కలిసి శ్మశానవాటికలో తలదాచుకుంది. ఈ హృదయవిదారక పరిస్థితిపై స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలని మున్సిపల్ పాలకవర్గానికి అధికారులను ఆదేశించారు. ఆయన సూచనల మేరకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్ తో కలిసి పేషంట్‌ను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో మర్రిపల్లి రాకేష్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడని తెలిపారు. ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న దృష్ట్యా, వారు ఉంటున్న అద్దె ఇల్లు ఖాళీ చేయించడంతో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ వ్యక్తిని బయటకు తీసుకురావాల్సిన అత్యంత దయనీయ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కాపాడుకోవడానికి ఆ తల్లి అమృత పడుతున్న ఆవేదనను గమనించి, స్థానిక శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి సమస్యను తెలియజేయగానే ఎమ్మెల్యే తక్షణమే స్పందించారని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రాకేష్‌ను వెంటనే సిరిసిల్ల లోని ఏరియా ఆసుపత్రికి తరలించి, తగిన చికిత్స అందించడం కోసం వైద్యులతో మాట్లాడి ఐసియులో చేర్పించడం జరిగిందని ఎమ్మెల్యే గారి సూచనలతో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు తక్షణమే స్పందించి రోగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఐసియులో మెరుగైన వైద్య చికిత్సను కూడా ప్రారంభించారని వారన్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ గారు, కౌన్సిలర్ కొండా రాజశేఖర్, నాయకులు మూడపెల్లి నాగరాజు తదితరులు ఉన్నారు. ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం తరఫున బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని, బాధితుల కుటుంబానికి నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు భరోసా ఇచ్చారు.

కార్తీక మాసంలో అరుణాచలం, శబరిమలైలకు ప్రత్యేక బస్సులు

ప్రజాపక్షం/కరీంనగర్: కార్తీక మాసం పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం రీజియన్ లోని వివిధ డిపోల నుండి తమిళనాడులోని అరుణాచలం,శబరిమలై క్షేత్రాలను సందర్శించే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసి కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఈ ప్రత్యేక బస్సుల సేవలను వినియోగించుకొనుటకు సంబంధించి మరిన్ని వివరముల కొరకు సమీప డిపో మేనేజరును సంప్రదించాలని తెలిపారు. భక్తులు ఈ ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి వివరములు మీ సమీప డిపో మేనేజరును సంప్రదించి పొందాలని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ప్రజాపక్షం / గంగాధర : ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్ అన్నారు. ఎమెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గంగాధర సింగిల్ విండో ఆధ్వర్యంలో మండలంలోని నారాయణపూర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ, మాజీ జడ్పిటిసీ సత్తు కనకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, రేండ్ల రాజిరెడ్డి, ఆకుల అంజయ్య, జారతి సత్తయ్య, కడారి కుమారస్వామి, పెద్దోళ్ల రాజేశం, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

పారమితలో ముందస్తు దీపావళి వేడుకలు

ప్రజాపక్షం / కొత్తపల్లి : కరీంనగర్‌లోని పారమిత విద్యా సంస్థల్లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను పాటల రూపంలో, నాటక రూపంతోపాటు నృత్య రూపంలో కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహూతులను అలరించాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా.ఇ.ప్రసాద్ రావు తల్లిదండ్రులకు,విద్యార్థులకు, ఉపాధ్యాయులతోపాటు కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్లలో: సిరిసిల్ల పట్టణంలోని అశోక్‌నగర్ సెలెక్టివ్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి లక్ష్మీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరంలో సిఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభం

ప్రజాపక్షం / గన్నేరువరం : గన్నేరువరం మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించి వారిలో పోషకాహార లోపాన్ని నివారించడంతోపాటు చదువుపై ఆసక్తి పెంపొందించాలనే లక్ష్యంతో చేపట్టిన సిఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని గన్నేరువరం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలతోపాటు జంగపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రామయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ చదువులో మెరుగైన ప్రతిభ కనబరిచేందుకు పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ ఉంటుందని ఇందులో ఇడ్లీ, వడ, దోశ, పూరి, బోండ, ఉప్మాతోపాటు పాలు, గుడ్డు, మరో రోజు రాగి జావ అందిస్తారనిఅన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం గ్రామ సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి, గ్రామ కార్యదర్శి వెంకట్ రెడ్డి, బొడ్డు సునీల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాతంగి శిరీష్ అనిల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశుసంపద అభివృద్ధికి నట్టల నివారణ కార్యక్రమం



ప్రజాపక్షం/పెగడపల్లి : మండలంలోని నంచర్ల, నామాపూర్,కీచులాటపల్లి గ్రామాల్లో శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు,వాటి వినియోగ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు కుంటాల వనజ శ్రీనివాస్,చిర్ర రజిత రమణాకర్,రాచకొండ ఆనంద్ కుమార్,ఉపసర్పంచులు ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, ఈరు కనకయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ దీకొండ నర్సయ్య,గోపాలమిత్ర జానీ పాషా,పంచాయతీ కార్యదర్శులు చింత లావణ్య, రజినీకుమార్, రైతులు,పాల్గొన్నారు.

బగుళ్ల ఆలయంలో భక్తుల తాకిడి



ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రసిద్ధిగాంచిన బగుళ్ల ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. దీపావళి పండుగను పురస్కరించుకుని మంథని నియోజకవర్గంతో తోపాటు నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలోని కోనేరులో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం నుండి దీపావళి పండుగ ఉన్నందున శనివారం ఉదయం నుంచే ఆలయానికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ జ్యోతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మహిళలకు బట్టలు మార్చుకునే గదులు తదితర కనీస సౌకర్యాలను కల్పించి దగ్గరుండి పర్యవేక్షించారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు.

డ్రైనేజీ నిర్మాణానికి రూ.13 లక్షల నిధులు మంజూరు



ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి మండలం గోవిందుపల్లె గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్) నిధులు రూ.13 లక్షలు మంజూరయ్యాయి. తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మంజూరైన ఈ నిధులతో గ్రామంలోని జౌదాల భీమయ్య ఇంటి నుంచి వాటర్ ట్యాంకు వరకు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. గ్రామంలో పరిశుభ్రత,పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో చేపట్టిన ఈ పనులను శనివారం జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్, సర్పంచ్ రాజారపు లలిత రాజేశం, ఉపసర్పంచ్ కోల రాయమల్లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగాధరి మహిపాల్, ఆరె కమలలచ్చయ్య, గంగాధరి మమతచంద్రయ్య, గంగాధరి లావణ్యవెంకటేష్, జీళ్ల మల్లేశం,గ్రామ కార్యదర్శి ఉపేందర్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పురంశెట్టి మల్లేశం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తొట్ల రాజయ్య,యాదవ సంఘం నాయకులు ఉడుత గంగన్న,నంబేట గంగామల్లు, కాంగ్రెస్ కార్యకర్త దుంపేట నాగేష్,కాంగ్రెస్ నాయకుడు దాసండ్ల రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల సాగు చేపట్టాలి

ప్రజాపక్షం/రామగిరి: రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, కెవికె శాస్త్రవేత్త వినోద్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయే అవకాశం ఉండటంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు నీటి వినియోగాన్ని తగ్గిస్తూ పెసలు, నువ్వులు, మినుములు, కుసుమలు వంటి ఆరుతడి పంటలను ప్రత్యామ్నాయంగా సాగు చేయాలని సూచించారు.అలాగే ఆయిల్పామ్ సాగు విధానాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల గురించి వివరించారు. రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మాట్లాడుతూ.. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సేంద్రీయ ఎరువులు రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా ఫెర్టిలైజర్ డీలర్ల వద్ద వాటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద రైతులకు పశువుల మేత సాగు చేసుకునే సదుపాయం అందుబాటులో ఉందని, పశువుల కోసం నీటి తొట్టెల నిర్మాణ సౌకర్యం కూడా ఉందని వివరించారు. ఇంకుడు గుంతల నిర్మాణం, వాటి ఉపయోగాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలోఎఇఒఅరవింద్, పిఎసిఎస్డైరెక్టర్ సైండ్లసత్యనారాయణ,గ్రామరైతులుపాల్గొన్నారు.

ముస్లిం కుటుంబానికి అండగా వ్యాళ్ల హరీష్ రెడ్డి



ప్రజాపక్షం/పెద్దపల్లి : గోదావరిఖని అడ్డగుంటపల్లి స్వతంత్ర చౌక్‌కు చెందిన దివ్యాంగ నిరుపేద సర్వర్ పాషా గారి కుమార్తె సుభాని వివాహం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. రామగుండం కార్పొరేషన్ మాజీ కోఆప్షన్ మెంబర్ తస్నిమ్ భాను చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా తస్నిమ్ భాను మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలో పేద ముస్లిం కుటుంబాలకు కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన షాదీ ముబారక్ పథకం ప్రస్తుతం నిలిచిపోయినప్పటికీ, నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగాలనే ఉద్దేశంతో వ్యాళ్ల హరీష్ రెడ్డి తన వంతు సహాయంగా రూ.10,000 అందించినట్లు తెలిపారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా దాదాపు 600 మంది ముస్లింలకు రంజాన్ తోఫా అందిస్తూ, ముస్లిం మైనార్టీల సంక్షేమానికి అండగా నిలుస్తున్న వ్యాళ్ల హరీష్ రెడ్డి ముస్లిం సమాజానికి ఆత్మబంధువుగా మారారని పేర్కొన్నారు. పేద కుటుంబాల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా,మైనార్టీ నాయకులు హసేన్ చిస్తీ, జాఫర్,రాజ్ మహమ్మద్,మున్వార్,తదితరులు పాల్గొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా,ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న వ్యాళ్ల హరీష్ రెడ్డి,సేవలను పలువురు అభినందించారు.

బాధితులతో గౌరవప్రదంగా వ్యవహరించాలి: సిపి

పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి: బాధితులు తమ సమస్యల కారణంగా తీవ్ర మానసిక వేదనలో ఉంటారని, వారితో అత్యంత సున్నితత్వంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు.శనివారం సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ,కోర్టు లైజనింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించాలని, కేసులను సమర్థవంతంగా వాదించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కోర్టు సమన్లను సకాలంలో అందజేసి వివరాలను CCTNSలో నమోదు చేయాలని, ప్రస్తుత సంవత్సర పెండింగ్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని ఆదేశించారు. మూడు సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న వారెంట్ల అమలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ప్రొక్లమేషన్ ఆదేశాలను సిసిటిఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.ఫిర్యాదుదారులు, బాధితులు, సాక్షులు నిర్ణీత తేదీల్లో కోర్టుకు హాజరయ్యేలా దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని, నాణ్యమైన దర్యాప్తు, పక్కా ఆధారాల సేకరణ, సాక్షుల హాజరు, సకాలంలో చార్జిషీట్ల దాఖలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయంతో కన్విక్షన్ శాతం పెంచాలని తెలిపారు.సాక్షుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలక్ట్రానిక్ ఆధారాలతో పాటు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు కేసుల నిరూపణలో కీలకమని పేర్కొన్నారు. న్యాయ ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత ఎస్ఐ, ఇన్స్పెక్టర్ల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రతి కేసులో బాధితులకు భరోసా కల్పించడం, సాక్షులను రక్షించడం, దర్యాప్తు నుంచి విచారణ వరకు ప్రతి ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.కోర్టు విచారణలకు సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని, సమర్థవంతంగా పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు.అనంతరం పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, వర్టికల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్,తాండూర్ సీఐ దేవయ్య,సీసీఆర్‌బీ ఎస్ఐలు ఉపేందర్, వినీత, సీసీ సందీప్,కోర్టు డ్యూటీ సిబ్బంది పాల్గొన్నారు.

జగిత్యాలలో ముందస్తు దీపావళి వేడుకలు



ప్రజాపక్షం/జగిత్యాల: జగిత్యాల జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్ అకాడమీలో ముందస్తు దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని అందమైన దీపాలు,ప్రమిదలతో అలంకరించగా,విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. పర్యావరణహితంగా,కాలుష్యరహితంగా పండుగ జరుపుకోవాలని సూచించారు.ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళ సంఘాల సమావేశాలకు ఎంతో ఉపయోగం

ప్రజాపక్షం/మల్లాపూర్ : గ్రామాల్లో మహిళా సంఘాల సమావేశాలకు ప్రాధాన్యతనిస్తూ వారి కోసం నూతన భవనాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని డిఆర్డిఒ పిడి రఘువరన్ అన్నారు. ఈ మేరకు శనివారం కుస్తాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న మహిళా సంఘం భవనాలను పరిశీలించి, నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఫారం ఫాన్స్ ,బోర్వెల్ రీఛార్జ్ పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెల్ల రాజేశ్వర్,ఎంపిడిఒ శ్రీకాంత్,ఎంపిఒ మహేశ్వర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దలు, మహిళా సంఘాల సభ్యురాలు,తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎల్ నినో ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆసం సంజీవ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి ఎండ తీవ్రతతో పాటు నీటి,విద్యుత్ కొరత ఏర్పడే అవకాశాలున్నాయని, ముందస్తు జాగ్రత్తగా నీరు,విద్యుత్‌ను పొదుపుగా వినియోగిస్తూ వృథాను అరికట్టాలని సూచించారు. వాతావరణ మార్పుల ప్రభావాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇంటి వద్ద తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పించాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్,అధ్యాపకులు రతన్ సింగ్,నియాజ్, మధు,మురళి, నికిల్, చందు,అనూష,రజితతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/గొల్లపల్లి : మండలంలో ఇటీవల మరణించిన పలు పురి కుటుంబాలను గొల్లపల్లి మండలంలోని శంకర్ రావుపేట గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు ఎడమల భోజేందర్ రెడ్డి శనివారం పరామర్శించారు. మండలంలోని చిల్వాకోదూర్ గ్రామానికి చెందిన జక్కుల రామేశ్వరి క్యాన్సర్ వ్యాధితో, అలాగే చందోలి గ్రామానికి చెందిన పిట్టల రమేష్ డెంగీ జ్వరంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న భోజేందర్ రెడ్డి ఆయా గ్రామాల్లోని బాధితుల నివాసాలకు వెళ్లి,వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని నింపారు. ఇరు కుటుంబాల నిరుపేద ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని,మానవతా దృక్పథంతో ఒక్కో కుటుంబానికి రూ. 5 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తాము ఎప్పుడు అండగా ఉంటామని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అవారి చందు, చిల్వాకోదూర్ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్, చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్,బూసరపు సిద్ధూ,మొగిలి,రాజేందర్ స్థానిక నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

దీపావళి వెలుగులు నింపాలి

కలెక్టర్ కె.హరిత



ప్రజాపక్షం / ఆసిఫాబాద్: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ కె.హరిత శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రం నుంచి శనివారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపాల పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కాలుష్యం తగ్గించేలా వేడుకలు చేసుకోవాలని కోరారు. బాణసంచా కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా మహిళలు, చిన్నారులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం / హాజీపూర్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి (డిడబ్ల్యూఒ) రౌఫ్ ఖాన్ సూచించారు. హాజీపూర్ మండలంలోని ర్యాలీ గ్రామ పంచాయతీ పరిధిలోని కొలాంగూడ మల్టీపర్పస్ భవనంలో నిర్వహిస్తున్న పీఎం జన్‌మన్ అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిడబ్ల్యూఒ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని కార్యకర్తలను ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న పీఎం జన్‌మన్ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ర్యాలీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ చేపట్టిన బాల పెయింటింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ విష్ణుప్రియ, సూపర్‌వైజర్ లావణ్య, అంగన్‌వాడీ టీచర్ పద్మ పాల్గొన్నారు.

స్టాఫ్ కాలనీలో స్థానిక యువతకే ఉద్యోగాలివ్వాలి

ప్రజాపక్షం / జైపూర్: పవర్ మెక్ స్టాఫ్ కాలనీలో పెగడపల్లి గ్రామ యువతకు వారి విద్యార్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గ్రామ సర్పంచ్ రాము డిమాండ్ చేశారు. జైపూర్ మండలంలోని పెగడపల్లి నల్ల పోచమ్మ ఏరియాలో నిర్మిస్తున్న స్టాఫ్ కాలనీలో స్థానికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ శనివారం స్థానిక నాయకులు, యువతతో కలిసి పవర్ మెక్ యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాము మాట్లాడుతూ కాలనీ నిర్మాణ సమయంలో ఇచ్చిన హామీని విస్మరించి స్థానిక యువతకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి అవకాశాలు కల్పించడం అన్యాయమని అన్నారు.

త్వరలో నిజామాబాద్‌లో నితిన్ నబీన్ పర్యటన

ప్రజాపక్షం/నిజామాబాద్: దేశవ్యాప్తంగా బీజేపీ చేపడుతున్న వివిధ యాత్రలు, కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్‌లో కూడా పర్యటించి యాత్ర నిర్వహించాలని ఎంపీ ధర్మపురి అరవింద్ బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌ను కోరారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ నియోజకవర్గం పార్టీకి ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, ఇక్కడ పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. జాతీయ స్థాయి నాయకత్వం నిజామాబాద్‌లో పర్యటించటంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొనటంతో పాటు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందన్నారు. ఎంపీ అరవింద్ విజ్ఞప్తిపై జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని, పర్యటన తేదిలు, కార్యక్రమాలు ఖరారైన వెంటనే నిజామాబాద్‌లో కూడా యాత్ర నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తానని ఎంపీకి తెలిపారు. జాతీయ అధ్యక్షులు తన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించటం పట్ల ఎంపీ అరవింద్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ పర్యటన ఖరారైన అనంతరం జిల్లా పర్యటనకు సంబంధించి తగిన ఏర్పాట్లు, కార్యక్రమాల రూపకల్పనపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. దీపావళి పండగ అనంతరం ఢిల్లీలో జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌ను ప్రత్యక్షంగా కలిసి నిజామాబాద్ పర్యటనకు అధికారికంగా ఆహ్వానించనున్నట్లు ఎంపీ అరవింద్ వెల్లడించారు. జాతీయ అధ్యక్షుల పర్యటనతో నిజామాబాద్ ప్రాంతంలో పార్టీ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని, కార్యకర్తలకు జాతీయ నాయకత్వంతో నేరుగా మమకమయ్యే అవకాశం కలుగుతుదని ఎంపీ పేర్కొన్నారు.

నిజామాబాద్ బస్టాండ్ సమీపంలో చైన్‌స్నాచింగ్ కలకలం

ప్రజాపక్షం/ధర్పల్లి: నిజామాబాద్ వెళ్లేందుకు గ్రామంలో మహిళ బస్టాండ్ వైపు వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తి చైన్‌స్నాచింగ్ చేసిన ఘటన కలకలం రేపింది. ధర్పల్లి ఎస్సై సందీప్ వివరాలిలా ఉన్నాయి. ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడ్గు గ్రామానికి చెందిన ఫిర్యాదురాలు గడ్డం పద్మ శనివారం ఉదయం తన ఇంటి నుంచి నిజామాబాద్ వెళ్లేందుకు బస్టాండ్ వైపు నడుచుకుంటూ వెళుతుండగా మార్గమధ్యలో గుర్తు తెలియని వ్యక్తి టీవీఎస్ మోటారు సైకిల్‌పై ఎదురుగా వచ్చి ఎరుపు రంగు స్వెట్టర్ ధరించి ఆకస్మాత్తుగా ఆమె మెడలోని సుమారు 3 తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని అక్కడి నుండి పరారయ్యాడు. ఈఘటనపై బాధితురాలు ధర్పల్లి పిఎస్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై సందీప్ వెంటనే కేసు నమోదు చేసి



దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని త్వరితగతిన గుర్తించి పట్టుకునేందుకు పోలీసు సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడి ఆచూకీ కోసం పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టామని, త్వరలోనే దొంగను పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

తోటల రక్షణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాపక్షం / జన్నారం: వాతావరణ మార్పులతో ఉద్యాన పంటలపై పడే ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేలా రైతులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మహేష్, సాద్వి సూచించారు. మండలంలోని చింతగూడ రైతు వేదికలో శనివారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మహేష్ మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితుల్లో భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగి, పగటివేళ గాలిలో తేమ తగ్గి తీవ్ర కొరత ఏర్పడుతుందని వివరించారు. ఆయిల్ పామ్ సాగులో రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు తగిన ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని విస్తరణ శాస్త్రవేత్త సాద్వి సూచించారు. తోటల పెంపకంలో బిందు సేద్యం ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యాన అధికారిణి కె.సహజ అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఉద్యాన



శాఖ ద్వారా అందజేసే రాయితీలు, సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ సుతారి సుమలత కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఎన్.రాజన్న, వ్యవసాయ అధికారి వీరన్న, ఎఇఒ పవన్, హెచ్ఇఒ రాణి, మేట్రిక్స్ ప్రతినిధి సురేందర్, ఎఫ్ఇఎస్ ప్రతినిధులు కవిత, శ్రీకాంత్, మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

లద్దెపురుగు నివారణకు జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాపక్షం / పెంచికల్‌పేట్: పంటలను ఆశించే లద్దెపురుగు నివారణపై రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచించారు. మండలంలోని గుంట్లపేట్, బొంబాయిగూడ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న మిర్చి, కంది తదితర పంటలను శనివారం ఆయన పరిశీలించి రైతులకు పలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కంది పంట పూత దశలో శనగపచ్చ పురుగు ఆశించే అవకాశం ఉన్నందున లీటర్ నీటికి 1.5 గ్రాముల ఎసిఫేట్ లేదా 2 మిల్లీలీటర్ల క్వినాల్‌ఫాస్ కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. పురుగు గుడ్ల తొలిదశ నివారణకు ఐదు



శాతం వేప గింజల కషాయం పిచికారీ చేయాలన్నారు. మిరప, పొగాకు పంటల్లో లద్దెపురుగు నివారణకు లీటర్ నీటికి 1.25 మిల్లీలీటర్ల నోవాల్యూరాన్ వాడాలని సూచించారు. మిరపలో నల్లి, కింది ముడత నివారణకు లీటర్ నీటికి 0.4 గ్రాముల ఎమామెక్టిన్ బెంజోయేట్ లేదా 1.5 గ్రాముల డైఫెన్‌థియురాన్ లేదా 1.5 మిల్లీలీటర్ల స్పైరోమెసిఫెన్ కలిపి పిచికారీ చేయాలని పేర్కొన్నారు. సాగులో ఎలాంటి సందేహాలున్నా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

గుస్సాడీ నృత్యాలు ఆదివాసీ సంస్కృతికి ప్రతీక

సోయం బాపురావు



ప్రజాపక్షం/నేరడిగొండ: గుస్సాడీ, దండారీ నృత్యాలు ఆదివాసీల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావు అన్నారు. నేరడిగొండ మండలం గుత్పల్‌లో నిర్వహించిన దండారీ వేడుకల్లో శనివారం ఆయన పాల్గొని గుస్సాడీలతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ అండగా నిలుస్తోందన్నారు. సర్పంచ్ లక్ష్మీ బాయి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజాశేఖర్ రెడ్డి, కుర్సంగ్ తానాజీ, భీమ్‌రావు పాల్గొన్నారు.

నిజామాబాద్ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌గా కళాసాగర్



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : నిజామాబాద్ కేంద్ర కారాగారం నూతన సూపరింటెండెంట్‌గా టి. కళాసాగర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ బదిలీ ఉత్తర్వుల మేరకు, వరంగల్ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కళాసాగర్ నిజామాబాద్‌కు బదిలీ అయ్యారు. శుక్రవారం ఉదయం జైలు ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు జైలు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం బాధ్యతలు స్వీకరించి జైలు భద్రత, ఖైదీల సంక్షేమం, పరిపాలన అంశాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

సిపి దీపావళి శుభాకాంక్షలు



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : నిజామాబాద్ ప్రజలందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అహంకారం, స్వార్థంతో కూడిన చీకట్లను పారద్రోలి మంచి దీపం వెలిగించి పదిమందికి వెలుగునివ్వాలని అన్నారు. పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దలు దగ్గర ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా అందరు సహకరించాలని కోరారు. ప్రజలు, పోలీసులు ఎల్లప్పుడు స్నేహపూర్వకంగా, సోదరభావంతో మెలగాలని తెలిపారు.

దీపావళి వేళ పేకాట నిషేధం

ఆడినా,ఆడించినా కఠిన చర్యలు

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : దీపావళి పండుగ నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలో పేకాటను పూర్తిగా నిషేదమని, ఎవరైనా పేకాట ఆడినా, పేకాట స్థావరాలు నిర్వహించినా, ప్రోత్సహించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక నిఘా, స్పెషల్ టీంలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో పేకాట జరుగుతున్నట్టు తెలిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం నెంబరు 871 2659 700కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు సహకరించి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సిపి పిలుపునిచ్చారు.

వివిధ ప్రభుత్వ పాఠశాలలు సందర్శించిన జిల్లా విద్యాధికారి మాధవి



ప్రజాపక్షం/బోథ్ ‌: బోథ్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు శనివారం జిల్లా విద్యాధికారి,మాధవిసందర్శించారు.బోథ్ లోనిజిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ,తర్గతి విద్యార్థులతోమాట్లాడారు.పదవతరగతి విద్యార్థుల కు పలుసూచనలుచేశారు.పదవ తరగతి లో మంచి మార్కులు సాధిస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు IIIT బాసర లో సీటు వస్తుందని తెలిపారు. ఎటువంటి సందేహాలున్నా ఉపాధ్యాయులను వెంటనే అడగాలని సూచించారు, దీనితో పాటు బోథ్ లోని బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కనుగుట్ట పాఠశాలలను తనిఖీ చేశారు.వారితో పాటు మండల విద్యాధికారి మహమూద్ హుస్సేన్ అన్నారు.

పర్యావరణహితమే లక్ష్యంగా గ్రీన్ దీపావళి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ‌: నిర్మల్ పర్యావరణ. పరిరక్షణ పరమవదిగా కాలుష్య రహిత దీపావళి వేడుకలను చాటి చెప్పేందుకు వాసవి పాఠశాలో గ్రీన్ దీపావళి కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.పండుగల సంబరాలు ప్రకృతికి హాని కలిగించకుండా జరుపుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సమాజానికి అందించారు.ఈ సందర్భంగా వాసవి పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసిని మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను వివరిస్తూ, గాలి శబ్ద కాలుష్యానికి కారణమయ్యే బాణసంచాకు దూరంగా ఉండాలని సూచించారు.దీపాలు వెలిగించడం పచ్చదనాన్ని పెంపొందించడం పర్యావరణ రహితాన్ని పద్ధతులు పండుగ జరుపుకోవడం ద్వారా ప్రకృతిని కాపాడవచ్చునని వివరించారు దీపావళి అంటే కేవలం వెలుగుల పండుగ మాత్రమే కాదని సంతోషం సౌభ్రాతృత్వం పర్యావరణ స్పృహను నింపే పండుగని చాటి చెప్పారు చిన్నతనం నుంచె పిల్లలలో ప్రకృతి పట్ల ప్రేమ బాధ్యతయుతమైన ఆలోచన విదానం పెంపొందించాలని ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది.పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భావితరాలకు స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలని విద్యార్థులు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణహిత దీపావళి ఆవశ్యకతను విద్యార్థులు చాటి చెప్పగా పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోత రెడ్డి,డైరెక్టర్ జగదీశ్వర్ రెడ్డి,ప్రిన్సిపల్ సుహాసిని క్రీడల ఉపాధ్యాయులు రవళి,వినోద,పాఠశాల ఉపాధ్యాయులు శ్రావణి,నాగరాణి,లిపిత, పాల్గొన్నారు



మహిళలకు ఉచిత వృత్తి విద్యా శిక్షణ

జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ ‌: మహిళా సాధికారతే లక్ష్యంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు, యువతులకు ఉచిత వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నుంచి శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఈ ఏడాది టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సుల్లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధి పొందడంతో పాటు వ్యాపారాలు నిర్వహించుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణులైన సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు, స్థానిక మహిళలు, యువతులు అర్హులని చెప్పారు. ఒక అభ్యర్థి ఒక కోర్సుకే అర్హులని, గతంలో శిక్షణ పొందిన కోర్సులో తిరిగి చేరేందుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబర్ 23లోపు శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో సమర్పించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


దివ్యాంగుల రాష్ట్ర స్థాయి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్



ప్రజాపక్షం / నస్పూర్ ‌: దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారతకు కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు అందించే రాష్ట్ర స్థాయి పురస్కారాలకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలకు పురస్కారాలు అందజేస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, సేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు విధానం, నిబంధనల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించవచ్చని చెప్పారు. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 16వ తేదీలోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

రైతులకు మద్దతు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు



ప్రజాపక్షం/లోకేశ్వరం ‌: రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు అన్నారు.లోకేశ్వరం మండలంలోని ఆర్లి,గోడిసెర,రాయిపూర్ కండ్లి, లోకేశ్వరం,బామ్నికె, గద్దందా,పిప్రి,నగర్, భాగాపూర్,రాజుర మన్మద్,హావర్గ, గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2,441 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. మార్కెట్‌లో ధరలు తగ్గినప్పుడు రైతులకు నష్టం కలగకుండా ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ అందజేస్తున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.రైతులకు అండగా నిలవాలంటే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం హావర్గ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుస్సాడీ దండారీ సంబరాలు

ఆటపాటలతో హోరెత్తిన మందబోగుడా గ్రామం



ప్రజాపక్షం/బోథ్ ‌: బోథ్ మండలంలోని మందబోగుడా గ్రామంలో ఆదివాసీలఆచారసంప్రదాయాలు,విశిష్ట జీవన విధానానికి ప్రతీకగా నిలిచే 'గుస్సాడీ దండారీ' ఉత్సవాలు అటవీ ప్రాంతాల్లోఅంబరాన్నంటుతున్నాయి.ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం మందబోగుడా గ్రామానికి చెందిన దండారీ బృందం,అనాదిగా వస్తున్న ఆనవాయితీని కొనసాగిస్తూ (నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోనిపెండల్‌దారి)గ్రామాన్ని శనివారం సందర్శించింది.గ్రామ పొలిమేరల్లోకి చేరుకున్న అతిథులకు పెండల్‌దారి గ్రామస్తులు ఘనంగా ఎదురెళ్లి సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు.నెమలి పించాలు,ప్రత్యేక వస్త్రధారణ, చేతుల్లో రోకళ్ళు ధరించిన గుస్సాడీల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు దరువులు, తుడుం మోతలు శబ్దాలతో పల్లె వీధులు మార్మోగాయి. ఇరు గ్రామాల ప్రజలు,యువకులు సంప్రదాయ ఆటపాటల్లో లీనమై ఉత్సాహంగా అడుగులు వేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ పూర్వీకుల నుంచి వస్తున్న ఈ సాంస్కృతిక బంధం తరతరాలుగా గ్రామాలమధ్య ప్రేమానురాగాలను,ఐక్యతను పెంపొందిస్తోందని పేర్కొన్నారు.ఉత్సవాల్లో ఇరుగ్రామాలఆడపడుచులు, యువతీయువకులు, పెద్దలు కలిసి పండుగను ఎంతో ఉత్సాహంగా,ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

పెంబిలో ఇసుక డంపుల వేలం



ప్రజాపక్షం/పెంబి ‌: పెంబిలో ఇటీవల రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న ఇసుక డంపులను శుక్రవారం వేలం వేశారు. పెట్రోల్ పంపు వద్ద ఉన్న ఇసుకను ఇస్మాయిల్ రూ.25,100కు, రైతు వేదిక వద్ద ఉన్న ఇసుకను సల్ల స్వప్నిల్ రెడ్డి రూ.23,000కు వేలంలో దక్కించుకున్నారు.సర్పంచ్ సత్యనారాయణ స్వామి, ఆర్ఏ శ్రవణ్,నిఖిల్, తులాల రాజేందర్, చింతకింది రాజేందర్, గాండ్ల శంకర్,పంచాయతీ కార్యదర్శి నరేశ్ చారి పాల్గొన్నారు.

వెలమ కార్పొరేషన్ చైర్మన్‌కు శ్రీహరిరావు శుభాకాంక్షలు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ‌: తెలంగాణ తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జువ్వాడి నర్సింగరావును కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శ్రీహరిరావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి వెలమ సామాజిక వర్గానికి న్యాయం చేసే ఉద్దేశంతో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అన్ని సామాజిక వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన తరహాలో వెలమ కులానికి కూడా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. నూతన చైర్మన్ జువ్వాడి నర్సింగరావు నాయకత్వంలో వెలమ సామాజిక వర్గంలోని మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ఆర్థిక సహకారం అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

మక్కా పర్యటన ముగించుకొని నిర్మల్‌కు చేరుకున్న అజార్ హుస్సేన్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ‌: మక్కా పర్యటనను విజయవంతంగా ముగించుకొని నిర్మల్ పట్టణానికి చేరుకున్న టీపీసీసీ మైనారిటీ జనరల్ సెక్రటరీ అజార్ హుస్సేన్‌కు మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అజార్ హుస్సేన్‌కు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ తో పాటు,కౌన్సిలర్లు పలుపురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని అజార్ హుస్సేన్‌కు అభినందనలు తెలిపారు.



పోలీసుల ఆరోగ్యమే సమర్థవంతమైన విధులకు పునాది

వీక్లీ పరేడ్‌తో సిబ్బందిలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజూ సమయం కేటాయించాలి

ఎస్‌పి డా. జి. జానకి షర్మిల

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : పోలీసుల ఆరోగ్యం,శారీరక దృఢత్వం సమర్థవంతమైన విధుల నిర్వహణకు ఎంతో కీలకమని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,ఐపీఎస్ అన్నారు.ప్రజల భద్రతే ప్రధాన బాధ్యతగా పనిచేసే పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని,ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ డీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం నిర్వహించిన వారాంతపు పరేడ్‌లో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ప్రదర్శించిన ఆయుధ విన్యాసాలు, బృంద కవాతును పరిశీలించారు. సిబ్బంది ప్రదర్శించిన కవాతు, క్రమశిక్షణ, సమన్వయాన్ని పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణకు వారాంతపు పరేడ్‌లు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయని పేర్కొన్నారు. నిరంతర సాధనతోనే విధుల్లో చురుకుదనం, సమయపాలన,సమష్టి కార్యాచరణ మెరుగుపడతాయని తెలిపారు.పోలీసులు నిత్యం శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,ప్రజల రక్షణ వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తుంటారని ఎస్పీ అన్నారు.ఎలాంటి పరిస్థితులు ఎదురైనా అప్రమత్తంగా స్పందించాలంటే శారీరక సామర్థ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.విధుల ఒత్తిడి ఎంత ఉన్నప్పటికీ ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని సూచించారు. నడక, పరుగు, యోగా వంటి శారీరక వ్యాయామాలను దినచర్యలో భాగం చేసుకోవాలని తెలిపారు.అలాగే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.విధుల ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక ప్రశాంతత కూడా అవసరమని పేర్కొన్నారు.క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ తమ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని తెలిపారు.అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణలో ఎదుర్కొంటున్న వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. సిబ్బంది సంక్షేమం,ఆరోగ్య పరిరక్షణకు పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.విధుల నిర్వహణతో పాటు కుటుంబ సభ్యులకు కూడా తగిన సమయం కేటాయించాలని, కుటుంబంతో సంతోషంగా గడపడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలంటే సిబ్బంది ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండటం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ ఉద్యోగి తన ఆరోగ్యాన్ని బాధ్యతగా భావించి, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి,డీఎస్పీ శ్రీనివాస్,సీఐలు మల్లేష్,గోవర్ధన్ రెడ్డి,కృష్ణ, సమ్మయ్య,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావు,శేఖర్, శ్రీపాల్,రామకృష్ణ,ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు,అదేవిధంగా ఏఆర్ సిబ్బందితో పాటు నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్,నిర్మల్ గ్రామీణ సర్కిల్,సోన్ సర్కిల్,డీసీఆర్‌బీ,ఐటీ కోర్, ఎస్‌బీ,పీసీఆర్,షీ టీమ్, భరోసా కేంద్రం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారాంతపు పరేడ్ ద్వారా పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణను మరింత పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించారు.



మిషన్ భగీరథ నీరు రోడ్డుపాలు.. అధికారుల నిర్లక్ష్యంపై ఆప్ ఆగ్రహం!

లీకేజీతో వేలాది లీటర్ల తాగునీరు వృథా.. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సయ్యద్ హైదర్ డిమాండ్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన మిషన్ భగీరథ పథకం నీరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డుపాలవుతోంది.నిర్మల్ పట్టణ పరిధిలోని జాతీయ రహదారి 61పై ఈద్గాం, గోల్డెన్ ఫంక్షన్ హాల్ సమీపంలో మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడటంతో వేలాది లీటర్ల అమూల్యమైన నీరు రోడ్డుపై ప్రవహిస్తూ వృథాగా పోతోంది. ఈ ఘటనపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ఇప్పటికే తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో, రానున్న వేసవిలో తాగునీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.ఒకవైపు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు వేలాది లీటర్ల నీరు పైప్‌లైన్ లీకేజీ కారణంగా వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ యంత్రాంగం కనీస పర్యవేక్షణ లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.నీటి ప్రతి చుక్కను పొదుపు చేయాల్సిన సమయంలో ఇలా నిరంతరాయంగా తాగునీరు వృథా కావడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోందన్నారు. ప్రజాధనంతో నిర్మించిన తాగునీటి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మిషన్ భగీరథ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి లీకేజీని అరికట్టాలని,పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. తాగునీరు రోడ్డుపాలు కావడం పాలకులకూ, అధికారులకూ కనిపించడం లేదా? అంటూ సయ్యద్ హైదర్ ప్రశ్నించారు.



ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు!

ప్రజాపక్షం/సారంగాపూర్ : దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను సారంగాపూర్ అంబేద్కర్ చౌక్‌లో శనివారం 'కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ' ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ కోనేరు భూమన్న పాల్గొని ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో సాంకేతిక విద్యాభివృద్ధికి మౌలానా ఆజాద్ చేసిన కృషి మహోన్నతమైనదని,ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సారెడ్డిలు మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా మహనీయుల సేవలను స్మరించుకుంటూ 15 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వతంత్రానంతరం దేశ తొలివిద్యా శాఖ మంత్రిగా దేశంలో ఉన్నత సాంకేతిక విద్య ఉన్నతికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఒక ప్రణాళిక రూపొందించుకొని ముందుకెళ్లారని చెప్పారు. పైనలో ఉన్న విద్యా వైజ్ఞానిక,రాజకీయపరమైన తెలివితేటలను గుర్తించి అప్పటి మహనీయులైన సముచిత ప్రాధాన్యతనిచ్చి పదవులను అందజేశారని చెప్పారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్ మహమ్మద్, సొసైటీ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్,గౌరవ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్,జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ కరీముద్దీన్, మహమ్మద్ జుబేర్ హుస్సేన్ ఖాన్, తాజీమ్ ఖాన్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాధవరావు, ఉప సర్పంచ్ ఆయిర కృష్ణారెడ్డి,నక్క రాజన్న,వీరయ్య, సొసైటీ మండల అధ్యక్షులు సయ్యద్ నాయిం ఉద్దీన్,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ కబీర్,సర్పంచ్ దిలీప్ కుమార్, ప్రజాప్రతినిధులు,సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలి

ఉపాధ్యాయులు,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



ప్రజాపక్షం/మెదక్ : రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మోడల్ స్కూల్ జాయింట్ యాక్షన్ కమిటీ స్టీరింగ్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గత 13 ఏళ్లుగా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు అనేక సర్వీస్, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు స్టీరింగ్ కమిటీ సభ్యులు బి. కొండయ్య, ఎస్. విఠల్, ఎస్. విఠల్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజగోపాల్, కృష్ణ,సాయిలు, లింగం, శివ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. అలాగే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలని, గంటల ప్రాతిపదికన పనిచేసే ఉపాధ్యాయులకు నెలకు కనీసం రూ.35 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూళ్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సుంకరి సాయిలు, ప్రేమ్‌సాగర్, లింగం, రవికుమార్, మురళీధర్‌రావు, పార్థసారధిరావు తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు..పేదింట పండగ సంబరాలు!

ప్రజాపక్షం/నెక్కొండ : పేదల సొంతింటి కలను నిజం చేస్తూ ఈ దీపావళికి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది ఇందిరమ్మ ఇళ్ల పథకం. తెలంగాణ ప్రజాపాలనలో భాగంగా ఎంఎల్‌పి దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో నెక్కొండ మండలానికి 692 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో ఇప్పటి వరకు 321 ఇళ్ల నిర్మాణాలు పూర్తికాగా, 124 ఇళ్ల పనులు ఇంకా ప్రారంభం కాలేదు. ఈ సందర్భంగా ఆ యా గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులతో కలిసి నూతన గృహాల్లో దీపాలు వెలిగించి పండగ సంబరాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. పేదల ఇంట సొంతి ంటి దీపం వెలగాలన్న ప్రభుత్వ సంకల్పం సాకారమవుతుండడం తో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఈ దీపావళి వారికి కేవ లం పండగే కాదు..సొంతింటి కల నెరవేరిన మధుర జ్ఞాపకం! ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులతో ఆయా గ్రామాలలో దీ పావళి ఇందిరా గృహాలు నిర్మించిన లబ్ధిదారులతో సంబరాలు ని ర్వహించడం కోసం పోస్టర్లు అతికించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు స మాచారం.

మేటీలకు ప్రత్యేక శిక్షణ.. పనులపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాపక్షం/ఖానాపురం : ఖానాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిజీ రామ్‌జి పథకంలో భాగంగా మేటీలకు శిక్షణ, నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ వి అద్వైత హాజరై మేటీలకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో పనులకు తీసుకురావడంలో మేటీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామ ప్రజలతో సమన్వయం చేసుకుంటూ కూలీలు పనుల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. స్మార్ట్‌ఫోన్ వినియోగంతో పాటు ఎన్‌ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేసే విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పనుల కొలతలు, పని విధానంపై కూలీలకు అవగాహన కల్పిస్తూ నాణ్యమైన పనులు జరిగేలా చూడాలన్నారు. మేటీల సమన్వయం, చొరవతో కూలీల పనితీరును మెరుగుపరిచి రోజువారీ వేతనం గరిష్టంగా రూ.308 పొందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సునీత, ఈసీ అరుణ్‌కుమార్, సాంకేతిక నిపుణులు, పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ పోస్టులకు ప్రశాంతంగా రాత పరీక్ష

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లాలోని 8 తెలంగాణ మోడల్ పాఠశాలలు, ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 43 ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీకి శనివారం రాత పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో పరీక్ష పారదర్శకంగా జరిగింది. మొత్తం 1533 మంది దరఖాస్తు చేసుకోగా 1298 మంది హాజరయ్యారు. 235 మంది గైర్హాజరయ్యారు. కంప్యూటర్ టీచర్ పోస్టులకు 389 మంది దరఖాస్తు చేసుకోగా 322 మంది పరీక్ష రాశారు. యోగా టీచర్ పోస్టులకు 38మంది, ఆర్ట్ టీచర్ పోస్టులకు 50 మంది, లైబ్రేరియన్ పోస్టులకు 164 మంది పరీక్ష రాయడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో మొత్తం 11 పోస్టులకు సంబంధించి డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు 274మంది, క్లర్క్‌కు 32 మంది, రికార్డ్ అసిస్టెంట్‌కు 10 మంది, అటెండెంట్‌కు 04 మంది, ల్యాబ్ అటెండెంట్‌కు 31 మంది, ఆఫీస్ సబార్డినేట్‌కు 372 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, జిల్లా ఉపాధి అధికారి కుమార స్వామి, అధికారులు, పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డిపై నిరాధార ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

ప్రజాపక్షం/కొడకండ్ల: టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిపై నిరాధార ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సోమారపు శ్రీకాంత్ అన్నారు. శనివారం వారు పత్రిక ప్రకటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డిపై ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురితమైన కథనం, ఇతర మాధ్యమాలలో జరుగుతున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. ఝాన్సిరెడ్డి ఈ ప్రాంతానికి చెందినవారేనని, వారి స్థానికతను ప్రశ్నిస్తూ ఎన్నారై అనే అంశాన్ని తెర పైకి తీసుకొచ్చి, టిపిసిసి ఉపాధ్యక్ష పదవిపై అనవసరమైన అపోహలు సృష్టించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా కార్యదర్శి ధర్మారపు భిక్షపతి, ఎస్టీసెల్ నాయకులు శ్రీను నాయక్, సీనియర్ నాయకులు మార్గం రవీందర్, కుమార స్వామి, కనకయ్య, నాగరాజు, మల్లేష్, సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్యాధికారి డా. వాణిశ్రీ సూచించారు.శనివారం ఐడీఓసీలో వైద్యాధికారులు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. గర్భిణుల నమోదు, వైద్య పరీక్షలు, ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం, చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. టీబీ, ఎన్సీడీ వ్యాధుల గుర్తింపు, చికిత్సను వేగవంతంచేయాలని, పొగాకు రహిత యువత ప్రచారంలో భాగంగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కుష్ఠు వ్యాధి అనుమానితులకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని, వర్షాల నేపథ్యంలో దోమల నివారణకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యార్థుల ప్రతిభకు సిపి ప్రోత్సాహం



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : బాలసముద్రం లోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన ప్రత్యేక విద్యార్థులు, కేంద్రం వ్యవస్థాపకురాలు రామలీల, ఈసీ సభ్యుడు కల్యాణ్‌తో కలిసి హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ స్టాల్‌ను సందర్శించి, ప్రత్యేక విద్యార్థులు స్వయంగా తయారుచేసిన హ్యాండ్‌మేడ్ వస్తువులను కొనుగోలు చేశారు. విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాలను అభినందిస్తూ వారిని ప్రోత్సహించారు. ప్రత్యేక విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. నంతరం ప్రత్యేక విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహించడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) రాయల ప్రభాకర్ రావు, ఎఆర్ అడిషనల్ డీసీపీ సురేష్, ఆర్ఐ (అడ్మిన్) సర్జన్ రాజ్, వెల్ఫేర్ ఆర్ఐ సతీష్, ఆర్ఐ శ్రీధర్ , మల్లికాంబ మనోవికాస కేంద్రం సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ నగరంలోని వివిధ డివిజన్లలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు గ్రేటర్ వరంగల్ నగరంలోని 44,45,64వ డివిజన్లలో రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులకు వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపనలు నిర్వహించారు.కడిపికొండలోని 44, 45వ డివిజన్ల పరిధిలో రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులతో పాటు, 44వ డివిజన్ పరిధిలోని సింగారం, కొత్తపల్లి గ్రామాల్లో, 64వ డివిజన్‌లోని ఇంటీరియల్ కాలనీలో రహదారులు, డ్రైనేజీ నిర్మాణాలకు సుమారు 3కోట్లకు పైగా పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి ద్వారా మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా, నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం పనులు చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రతి డివిజన్‌కు అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ అధ్యక్షులు జక్కుల సదానందం, 45 వ డివిజన్ అధ్యక్షులు కర హరీష్ రెడ్డి, 46 డివిజన్ అధ్యక్షులు వస్కుల శ్రీను, 64వ డివిజన్ అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్,పాక్స్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం



ప్రజాపక్షం/జఫర్‌గఢ్: గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పంచాయతీ పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తోందని స్థానిక సర్పంచ్ కుల్ల మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం లోని 8వ వార్డులో గ్రామపంచాయతీ నిధుల ద్వారా మంజూరైన మురుగు కాలువ (మోరి)పై స్లాబ్ నిర్మాణ పనులను సర్పంచ్ కుల్ల మోహన్ రావు, ఉప సర్పంచ్ కోత్వాల కుమార్, 8వ వార్డు సభ్యురాలు రోడ్డ మమతా రాజులతో కలిసి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చాలా కాలంగా డ్రైనేజీపై స్లాబ్ లేకపోవడంతో వార్డు ప్రజలు, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దోమల బెడద, దుర్వాసన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత క్రమంలో ఈ పనులను చేపట్టినట్లు వివరించారు. గ్రామంలో నెలకొన్న అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, తాగునీరు వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేసి జఫర్‌గఢ్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి యాకయ్య, కుక్కల సారంగం, శివరాజు, రాజ్ కుమార్,నేష్, సమ్మయ్య, వార్డు ప్రజలు, గ్రామ ప్రముఖులు, యువకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మేకల రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : సిపిఐ నాయకులు మేకల రవి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కోరారు. శనివారం ఆయన మేకల రవి కుటుంబ సభ్యులను శివనగర్ పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థి విభాగం నుండి క్రియాశీల రాజకీయంలోకి వచ్చి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నో ఆందోళనలు చేశారని, మైక్రో ఫైనాన్స్ దౌర్జన్యాన్ని ఎండగట్టి నిలిపివేసి, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అనేక సార్లు జైలుకు వెళ్లిన వ్యక్తి అన్నారు. ఇతని తల్లిదండ్రులు మాజీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ప్రతిసారి ఎలక్షన్లలో పనిచేశారని, సిపిఐ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపు కు కీలక పాత్ర పోషించాడని, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడని, ప్రస్తుతం ఆయన కుటుంబ సభ్యులు ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని తెలిపారు. ఇతనికి భార్య, ఇద్దరు ఆడపిల్లలున్నారని, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకోవాలని అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను, సీఎం రేవంత్ రెడ్డిని రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు.

ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పిఎం శ్రీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/వేలేరు : హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ మైదానంలో నవంబర్ 5,6 తేదీలలో నిర్వహించిన అండర్17 రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీల్లో హనుమకొండ జిల్లా జట్టు మూడో స్థానం సాధించింది.రాష్ట్రంలోని 33 జిల్లాల జట్టు పాల్గొన్న ఈపోటీలలో వేలేరు మండలకేంద్రంలోని పిఎం శ్రీ గురుకుల పాఠశాల టిజిఆర్ఎస్ అండ్ జే సీ(బాలురు)విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు.ఈపోటీల్లో వేలేరు గ్రామానికి చెందిన సోంపెల్లి రోహిత్ తేజ్ హనుమకొండ జిల్లా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించడం విశేషం.ఇంటర్ మీడియెట్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న రోహిత్ తేజ్ తో పాటు చందు,విజయ్,రిత్విక్ తదితర విద్యార్థులు అద్భుతమైన ఆటతీరుతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.విద్యార్థులు సాధించిన విజయంపై శనివారం కళశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రౌతు అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లి దండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

లక్ష్మణ్‌గౌడ్ కుటుంబానికి అండగా ఉంటాం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్‌గౌడ్ ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతిచెందడం పట్ల ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శనివారం ఆయన కొన్నె గ్రామానికి వెళ్లి లక్ష్మణ్‌గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా లక్ష్మణ్‌గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎర్రోళ్ల శ్రీనివాస్ అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. లక్ష్మణ్‌గౌడ్ కుటుంబం ఒంటరిది కాదని, పార్టీ నాయకత్వం, స్థాక సంసనసభ్యుల తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో గంగం సతీష్ రెడ్డి, ఇర్రి రమణారెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, కోడూరు శివకుమార్ గౌడ్, వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

ప్రజాపక్షం/దేవరుప్పుల: ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వినియోగం ఎక్కువగా ఉండే మొక్కజొన్నకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోని సూచించారు. శనివారం మండలంలో యూరియా, డీఏపీ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని విత్తన డీలర్లకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగులో డీలర్లు కీలక పాత్ర పోషించాలన్నారు.

బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

ప్రజాపక్షం/వెంకటాపూర్ : వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంతో పాటు పలు పంచాయతీల్లో శుక్రవారం పర్యటించిన మంత్రి సీతక్క గ్రామాల అభివృద్ధి, రామప్ప రిజర్వాయర్‌కు నీటి సరఫరా, కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉండటం తోపాటు ఈ ప్రాంత ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్క రమేష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఈ మేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట వేసి, పల్లెల రూపురేఖలనే మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, వీధి దీపాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆశా వర్కర్ల వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గత ప్రభుత్వం కృషి చేసిందన్నారు.మూడేళ్లుగా అధికారంలో ఉండి ములుగు జిల్లాకు మీరు కొత్తగా సాధించిన అభివృద్ధి ఏమిటని మంత్రి సీతక్కను ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులకు, నిర్మించిన భవనాలకు రిబ్బన్లు కట్ చేస్తూ వాటిని మీ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకోవడం తప్ప కొత్తగా సాధించిందేమిటని నిలదీశారు.గత ప్రభుత్వం నిర్మించిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ వాటిని తమ విజయాలుగా చెప్పుకోవడం మానుకోవాలని హితవు పలికారు.